కోర్టుల్లో ఉద్యోగాలకు దరఖాస్తులు

సూర్యాపేట లీగల్, డిసెంబర్ 7: సూర్యాపేట జిల్లాలోని న్యాయస్థానాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూర్యాపేట న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డి శనివారం తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు డిసెంబర్ 13 చివరి తేదీగా తెలిపారు. దరఖాస్తులను రిజిస్టర్ పోస్టు ద్వారా పంపాలన్నారు. పూర్తి వివరాలను https://suryapet.dcourts.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు వివరించారు. నిరుద్యోగుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సురేశ్

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సురేశ్

కోదాడ టౌన్, డిసెంబర్ 7: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన కోదాడ కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.సురేశ్ అన్నారు. దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో కక్షిదారులు రాజీపడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. లోక్ అదాలత్ నిర్వహణపై శనివారం కోదాడ కోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు అధ్యక్షతన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌పై కక్షిదారులకు న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, సిలివేరు వెంకటేశ్వర్లు, కల్యాణి, న్యాయవాదులు శరత్‌బాబు, తాటి మురళి, నాళం రాజన్న, మందా వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వరరావు, హేమలత, కోదండపాణి, దొడ్డ శ్రీధర్, శరత్‌కుమార్, మల్లికార్జున్, పెద్దబ్బాయి, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, అనిల్‌రెడ్డి, ఏఎస్ఐ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

● జేఎన్టీయూ ప్రొఫెసర్ ప్రీతి

కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న జేఎన్టీయూ ప్రొఫెసర్ ప్రీతి

కోదాడ, డిసెంబర్ 7: విద్యార్థులు సాంకేతికతను పెంపొందించుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని జేఎన్టీయూ ప్రొఫెసర్ కె. ప్రీతి అన్నారు. శనివారం కోదాడలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాంకేతిక విద్యతో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ఆమె సూచించారు. పోటీ ప్రపంచంలో లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇష్టంగా సాధన చేయాలని పేర్కొన్నారు. చైర్మన్ నీలా సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.నాగార్జునరావు, గాంధీ, రామరాజు, రమేశ్, నరేశ్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ముసాయిదా విడుదల

పాలకవీడులో పోలింగ్ కేంద్రాల ముసాయిదాను విడుదల చేస్తున్న ఎంపీడీఓ లక్ష్మి

పాలకవీడు: మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 186 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఎంపీడీఓ లక్ష్మి తెలిపారు. శనివారం గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాల ముసాయిదాను విడుదల చేశామని, 22 గ్రామ పంచాయతీల్లో 186 వార్డులు ఉన్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 21,325 మంది ఓటర్లు ఉండగా, వారిలో 10,283 మంది పురుషులు, 11,042 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 వరకు ఎంపీడీఓ కార్యాలయంలో తెలియజేయాలని పేర్కొన్నారు.

నడిగూడెం, డిసెంబర్ 7: నడిగూడెం మండల ఓటరు జాబితాను శనివారం ఎంపీడీఓ ఇమామ్ విడుదల చేశారు. మొత్తం 24,500 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 12,081 మంది పురుషులు, 12,418 మంది స్త్రీలు ఉన్నారని పేర్కొన్నారు. అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మండలంలో 148 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఎంఈఓ బాలునాయక్

అర్వపల్లి: క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈఓ బాలునాయక్

అర్వపల్లి, డిసెంబర్ 7: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. గ్రామ పంచాయతీల స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను శనివారం అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంపీఓ గోపి, పీడీ మల్లేశ్, నాగన్న పాల్గొన్నారు.

మద్దిరాల: మండల కేంద్రంలో గ్రామ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని మండల స్థాయికి, అక్కడి నుంచి జిల్లాస్థాయికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండలంలోని బిల్యానాయక్ తండా పరిధిలో సీఎం కప్ పోటీలను ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాము, పంచాయతీ కార్యదర్శి వై.ప్రవీణ్‌కుమార్, పీడీ ఎం.నరేశ్, గ్రామస్తులు బాణోతు రాముడు, భోజ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ సల్లగూండ.
సల్లగూండ : 9182777626 | సల్లగూండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుపునూరి : 9182777638

క్షయను పూర్తిగా నిర్మూలించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

క్షయ నివారణ క్యాంపెయిన్‌ను ప్రారంభించి న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

సూర్యాపేట, డిసెంబర్ 7: జిల్లాలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని, అందుకు వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వంద రోజుల క్షయ క్యాంపెయిన్‌ను శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి ప్రారంభించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో క్షయ వ్యాధికి మందులను అందుబాటులో ఉంచామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వపరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం పలువురు బాధితులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, డీఎంహెచ్ఓ కోటాచలం, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి చేయాలి

జిల్లావ్యాప్తంగా డిసెంబర్ 25 నాటికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తాసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు, పంచాయతీ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారి ధ్రువపత్రాల వెరిఫికేషన్ పూర్తిచేసి కుటుంబ ఆదాయ వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, హౌసింగ్ ఈఈ విజయ్‌సింగ్, డీపీఓ నారాయణరెడ్డి, డీఎస్ఓ రాజేశ్వరరావు, క్రీడల అధికారి రామచంద్రరావు పాల్గొన్నారు.

'డ్రమ్ సీడర్‌తో సాగు లాభదాయకం'

రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

పెన్‌పహాడ్, డిసెంబర్ 7: గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గడ్డిపల్లి కేవీకే ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినులు శనివారం దూపాడ్ గ్రామంలో డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రమ్ సీడర్ విధానంలో సాగు లాభదాయకమని తెలిపారు. డ్రమ్ సీడర్ ద్వారా కూలీల ఖర్చును తగ్గించుకోవచ్చని, తక్కువ సమయంలో పొలంలో విత్తనాలు నాటవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు సీహెచ్.ఐశ్వర్య, కె.అక్షయ, ఎం.అక్షిత, వి.అమూల్య, ఎల్.భావన, కె.భవాని, కె.భవ్య, పి.దీక్షిత, కె.దీప్తిప్రియ, రైతులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ కళాశాలలో ఆహార మహోత్సవం

వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 7: జిల్లా కేంద్రంలోని ఆర్ కేఎల్‌కే బీఈడీ కళాశాలలో విద్యార్థులు శనివారం ఆహార మహోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు సుమారు 75 రకాల వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్‌పర్సన్ అంగిరేకుల రాజశ్రీ, కరస్పాండెంట్ నాగార్జున మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ ఫుడ్ ఫెస్టివల్ దోహదపడుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ రజిని, సిబ్బంది విజయ్, జానయ్య, త్యాగరాజు, మల్లికార్జున్, నర్సయ్య పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలి: సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్, డిసెంబర్ 7: రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి సొంత గూడు కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో పిన్నపరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం సర్వే చేసి అర్హులను గుర్తించి వెంటనే ఇళ్లు ఇవ్వాలన్నారు. 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డులు జారీ చేయాలని, పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తంగెళ్ల వెంకట చంద్ర, నూకల లక్ష్మీనర్సమ్మ, షేక్ ఖాసీం, మాడూరి నరసింహాచారి, సిద్దిల వెంకటయ్య, చందాల బిక్షం, నెట్టె వెంకటేశ్వర్లు, బండి గోపి, ఆవుల సైదులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి'

ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన నరహరికి నియామక పత్రం అందజేస్తున్న చింతా బాబు మాదిగ

నడిగూడెం, డిసెంబర్ 7: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింతా బాబు మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలోనే జరుపుతామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇంతవరకు ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ఎస్సీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడిగా సిరిపురం గ్రామానికి చెందని కొత్తపల్లి నరహరిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావూరి విజయభాస్కర్, బాణాల అబ్రహం, నాగేశ్వరరావు, సురేశ్, సంతోశ్, వెంకటేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికైన శ్వేత

● గతంలోనూ రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

శ్వేత

నేరేడుచర్ల, డిసెంబర్ 7: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే ఎంతో కష్టం. అలాంటి పరిస్థితుల్లో కష్టపడి చదివి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలుస్తోంది నేరేడుచర్లకు చెందిన శ్వేత. మండల కేంద్రానికి చెందిన గుండు శ్రీహరి, సౌభాగ్యమ్మ దంపతుల రెండో సంతానమైన శ్వేత ఒకటో తరగతి నుంచి 6 వరకు పట్టణంలోని క్రాంతి స్కూల్‌లో, పదో తరగతి వరకు శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యనభ్యసించింది. తర్వాత డిగ్రీ, హిందీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. వివాహమైనప్పటికీ ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమైంది. ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైంది. అంతకుముందు పీజీటీ, టీజీటీకి కూడా ఎంపికైంది. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో పీజీటీ హిందీ అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతో పాటు భర్త నరేశ్ ప్రోత్సాహంతో తాను ఉద్యోగాలు సాధించానని తెలిపారు.

'సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

హుజూర్‌నగర్ రూరల్: నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సూర్యాపేట, డిసెంబర్ 7: సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలనే డిమాండ్‌తో పలు మండల కేంద్రాల్లోని విద్యా వనరుల కేంద్రాల ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు.

ధాన్యం బస్తాలను దొంగిలించిన వ్యక్తులపై కేసు

ఆటోలో ధాన్యం బస్తాలు

మోతె, డిసెంబర్ 7: ధాన్యం బస్తాలను దొంగిలించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జిల్లపల్లి చిరంజీవి అనే లారీ డ్రైవర్ మండలంలోని నేరడవాయి కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం బస్తాలను మిల్లుకు తరలిస్తూ శుక్రవారం రాత్రి రాఘవాపురం ఎక్స్‌రోడ్డు వద్ద లారీ ఆపి తన బంధువులైన నవిలె హుస్సేన్, ఆటో డ్రైవర్ పూజల భాస్కర్‌తో కలిసి ఆరు బస్తాల ధాన్యం ఆటోలు వేసి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు సర్వారం పీఏసీఎస్ సీఈఓ ఉపేందర్ ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపారు.

ఈ నెల 11 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు గడువు

గరిడేపల్లి, డిసెంబర్ 7: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 వరకు అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ ఖాజా మొహిద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన వారు ఓపెన్ ఇంటర్ ఒకే సంవత్సరంలో పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్నవారు 63049 49238 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రైతులపై మంత్రి తుమ్మల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

● తెలుగు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు

కోదాడ రూరల్, డిసెంబర్ 7: రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యానికి బోనస్ చెల్లిస్తాం మమ్మల్ని గెలిపించండి అని ప్రజల కాళ్లావేళ్లా పడి ఓట్లు అడుక్కున్నది మర్చిపోయి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నీతులు చెప్పడం తగదని తెలుగు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. కాపుగల్లు గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడిన మాటలను ఆయన ఖండించారు. ఎన్నికల మేనిఫెస్టోలో వారు పెట్టిన పథకాల గురించే రైతులు అడుగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా హామీల అమలుకు పాటుపడాలని, లేనిపక్షంలో తెలంగాణ రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

● సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయ నాయుడు

పాలకవీడు, డిసెంబర్ 7: రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాటాడారు. రేవంత్‌రెడ్డి ఏడాది పాలన మిశ్రమంగా ఉందని, ఉచిత విద్యుత్, మహిళలకు బస్సు సౌకర్యం వంటివి మాత్రమే అమలుకు నోచుకున్నాయని, మిగతా పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

అర్వపల్లి, డిసెంబర్ 7: మండల పరిధిలోని కొమ్మాల, వెల్పుచర్ల గ్రామాల్లో శనివారం మెడికల్ ఆఫీసర్ భూక్యా నరేశ్, సూపర్‌వైజర్ లలిత ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు లెప్రసీ పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సరస్వతి, ఊర్మిళ, జ్ఞానసుందరి తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 7: గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నూర్జహాన్‌పేట గ్రామంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ మాట్లాడుతూ.. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు లాభదాయకమని తెలిపారు. ఈ విధానంలో సాగు చేస్తే నాగపూర్‌లోని జాతీయ పత్తి పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో ఎంపిక చేసిన రైతుల ఖాతాల్లోకి నేరుగా ఒక ఎకరానికి రూ.5 వేలు జమచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎ.కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, రైతులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

● పీవైఎల్, పీఓడబ్ల్యూ నాయకుల డిమాండ్

సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలోని సమస్యలను వివరిస్తున్న నాయకులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 7: సూర్యాపేట జిల్లా జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్.ప్రదీప్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆసుపత్రి మొత్తం సమస్యతో అస్తవ్యస్తంగా ఉందన్నారు. రక్త పరీక్షలు చేస్తే రిపోర్టు ఐదు రోజుల వరకు రావడం లేదని, తక్షణమే ల్యాబ్‌లో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఎక్స్‌రే, స్కానింగ్ గదులను అదనంగా నిర్మించి రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని, ఆసుపత్రిలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, నాయకులు సూరం రేణుక, సంతోషిమాత, జయమ్మ, లక్ష్మి, పావని, శ్యామల, రేష్మ, వాస కరుణాకర్, వడకాల మహేశ్, మల్లేశ్, మాతంగి విజయ్, కట్ట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

● ఎంఈఓ గురవయ్య

బేతవోలు పాఠశాలకు ప్రింటర్ అందజేస్తున్న దాతలు

చిలుకూరు, డిసెంబర్ 7: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎంఈఓ గురవయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని బేతవోలు జిల్లా పరిషత్ పాఠశాలకు గ్రామానికి చెందిన బేతవోలు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.25 వేల విలువ చేసే కంప్యూటర్ జిరాక్స్ మెషిన్, ప్రింటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం చందా శ్రీనివాసరావు, బేతవోలు ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు గడ్డం కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందరబోయిన వీరస్వామి, సభ్యులు శశిధర్, రామకృష్ణ, నరసింహారెడ్డి, వీరబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకర్‌ను అరెస్టు చేయాలి

● వెలమ నాయకుల డిమాండ్

కోదాడ పట్టణ ఎస్ఐ రంజిత్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న వెలమ నాయకులు

కోదాడ రూరల్, డిసెంబర్ 7: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ కులస్తులను అసభ్య పదజాలంతో దూషించారని, వెంటనే ఆయనను అరెస్టు చేయాలని వెలమ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, తీగల కరుణాకర్ అన్నారు. ఎమ్మెల్యే శంకర్ వ్యాఖ్యలకు నిరసనగా శనివారం కోదాడ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోదాడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన ఎమ్మెల్యే శంకర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో గుండపనేని కొండల్‌రావు, రౌతు వెంకటేశ్వరరావు, నేలవెల్లి శ్రీనివాసరావు, అమరనేని శేషగిరిరావు, పందిళ్లపల్లి పుల్లారావు, వేనేపల్లి శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, సత్యనారాయణ, గుండపునేని ప్రభాకర్‌రావు, పులిగండ్ల పాపారావు, తీగల